

చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు 2 లో..

నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784



వీసా విద్యార్థులకు మరో గండం 2 లో..

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | గురువారం | 03 - 07 - 2025 | సంపుటి : 1 | సంచిక : 31 | పేజీలు : 8 | వెల : 4/-

## టెన్త్‌తో ఆపేస్తామంటే కుదరదు!

### ఇంటర్ చదవాల్సిందే



- ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి
- అధికార్లకు కీలక ఆదేశాలు
- అవసరమైతే అసెంబ్లీలో చర్చ
- టెన్త్ అనంతరం డ్రాపౌట్స్ సీఎం ప్రత్యేక నజర్
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలు

(నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో)

తెలంగాణలో పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. పదో తరగతి తర్వాత డ్రాపౌట్స్ సంఖ్య తగ్గించేందుకు ఇతర రాష్ట్రాల విధానాలను అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు, బాలికలకు ఒక్కో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థపై సీఎం రేవంత్ దృష్టి సారించారు. ఇప్పటికే ప్రాథమిక పాఠశాలల్లోని ఎల్ కేజీ, యూకేజీ ల్లో ఇంగ్లీష్ మీడియం, ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మాణం, అంగన్ వాడీల్లో మెనూ మార్పు తదితర కీలక నిర్ణయాలు తీసుకుంది తెలంగాణ ప్రభుత్వం. బుధవారంనాడు విద్యాశాఖపై ఐసీసీసీలో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పదో తరగతి పాసైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేయాలని సీఎం రేవంత్ కీలక ప్రకటన చేశారు. ఈ మేరకు అధికారులను ఆదేశించారు. టెన్త్ తర్వాత విద్యార్థులకు ఇంటర్ విద్య ఎంతో కీలకం. ఇంటర్ అర్హతతోనూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించవచ్చు. అలాగే ఇంటర్ చేసి ఐటీఐలో శిక్షణ పొందవచ్చు. కౌమార దశలోని యువత చెడు వ్యసనాలు, చెడు అలవాట్ల బారిన పడకుండా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతీ ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేయాలని సీఎం రేవంత్ కీలక ప్రకటన చేశారు. ఈ మేరకు ఆ విధంగా అవకాశాలు కల్పించి అమలు జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. " విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనది. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉంది. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుంది. అందువల్ల ఆ రాష్ట్రాల్లో డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉంది. ఇంటర్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలి" అని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి

మిగతా 2వ పేజీలో..

## ఒక్క నెలైనా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేయండి

- సామాజిక బాధ్యతను తీసుకోండి
- ప్రైవేటు డాక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు
- త్వరలో 25 కొత్త ఆసుపత్రులు
- హెల్త్ టూరిజంకు అధిక ప్రాధాన్యత
- కార్పోరేట్‌ను తలదన్నేలా ప్రభుత్వ వైద్య సేవలు

(నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో)

ఏడాదిలో ఒక్క నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు అందించాలని తెలంగాణలోని ప్రైవేటు డాక్టర్లకు సీఎం రేవంత్ కీలక పిలుపునిచ్చారు. దీని ద్వారా పేదలకు నిపుణుల సేవలు అందించడమే కాకుండా, డాక్టర్లకు ఆత్మ సంతృప్తిని ఇస్తుందన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని మార్చేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. సామాజిక బాధ్యతగా ఏడాదిలో ఒక్క నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు అందించాలని ప్రైవేటు డాక్టర్లను ఆయన కోరారు. ఏడాదిలో 11 నెలలు ఎక్కడ, ఎంత జీతానికి పని చేసినా.. ఒక్క నెల రోజుల పాటు సర్కార్ దవాఖానాల్లో పని చేయాలన్నారు. తద్వారా ఆత్మ సంతృప్తి మిగులుతుందని చెప్పారు. ప్రైవేటు డాక్టర్లు నచ్చిన ప్రభుత్వ ఆసుపత్రిని ఎంచుకుని నెలరోజులు పని చేయాలని సూచించారు. నిమ్స్, ఉస్మానియా వంటి ఆసుపత్రుల్లో పని చేస్తే అమూల్యమైన అనుభవం వస్తుందని అన్నారు. ఇది ప్రభుత్వ ఆరోగ్య సేవలను మెరుగుపరచడమే కాకుండా, ప్రైవేటు రంగానికి చెందిన నిపుణుల అనుభవాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుందని వ్యాఖ్యనించారు. రాష్ట్రంలో



మిగతా 2వ పేజీలో..




2 లో..

## మేడారం జాతర తేదీలు ఫిక్స్

- 2026 జనవరి 28 నుంచి 31 వరకు

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. ములుగు జిల్లా, తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతర 2026 జనవరి 28 నుంచి 31 వరకు జరుగుతుంది.



2 లో..

## మోదీ ఫారిన్ టూర్..

### దశాబ్దంలోనే సుదీర్ఘ పర్యటన



## బీసీ రిజర్వేషన్ల సాధనకు 17న రైల్‌రోకో

- కేంద్రంపై ఒత్తిడి తేద్దాం
- రిజర్వేషన్లు అమలు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- కల్వకుంట్ల కవిత

(నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో)

రాష్ట్రంలో 40 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు జులై 17వ తేదీన రైలు రోకో కార్యక్రమానికి పిలుపు నిచ్చామని తెలిపారు. ఈ రైలు రోకోలో అత్యధిక సంఖ్యలో పాల్గొని బీసీ రిజర్వేషన్లు ఉద్యమానికి మద్దతు తెలపాలంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ కుటుంబానికి అండగా ఉంటామని

మిగతా 2వ పేజీలో..

## అసెంబ్లీ పెట్టు.. చర్చిద్దాం

- కృష్ణా.. గోదావరిపై చర్చిద్దాం
- నేడు రెడ్డీ.. నీవు రెడ్డినా రేవంత్
- కృష్ణాలో 299:512 టీఎంసీలకు సంతకం చేసినట్లు చూపు - రాజీనామా చేస్తా
- తెలంగాణ ద్రోహిగా చరిత్రలో ఎక్కావు.. రాష్ట్ర ద్రోహిగా మిగలకు
- 512 టీఎంసీల ద్రోహం కాంగ్రెస్ పార్టీదే
- మేం ఒప్పుకున్నామంటే నాలుక చీరేస్తా
- రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఫైర్

(నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో)

బనకచర్ల ప్రాజెక్టు వివాదం నేపథ్యంలో కృష్ణా నదిలో నీటి వాటాపై ప్రభుత్వం అటు ప్రధాన విపక్షం బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం సాగుతోంది. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టార్గెట్ చేయగా ప్రతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్ చేస్తూ కృష్ణా నదిలో నీటి వాటాను బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే కోల్పోవాల్సి వచ్చిందని విమర్శించారు. దీనిపై తాజాగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కృష్ణాలో 299:512 టీఎంసీల ద్రోహం కాంగ్రెస్ పార్టీదే అని ధ్వజమెత్తారు. 299 టీఎంసీలకు బీఆర్ఎస్ ఒప్పుకున్నది అని ఎవరైనా అంటే నాలుక చీరేస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు .కేసీఆర్ వాటర్ మ్యాన్ అయితే రేవంత్ రెడ్డి వాటా మ్యాన్ అని హరీశ్‌రావు విమర్శించారు. అదృష్టం బాగుండి సీఎం అయ్యావు, ఐదేళ్లు ఉండు.. మంచిగ చేయి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు. అదృష్టం బాగుండి సీఎం అయ్యావు, ఐదేళ్లు ఉండు.. మంచిగ చేయి. ఇప్పటికే నువ్వు తెలంగాణ ద్రోహిగా చరిత్రలో ఎక్కావు. తెలంగాణ ద్రోహి లిస్టులో మొదటి పేరు నీదే, కానీ రాష్ట్ర ద్రోహిగా

మిగతా 2వ పేజీలో..





## చర్చకు ఎక్కడైనా సిద్ధం..

### హరీశ్ రావుకు మంత్రి వాకిటి సవాల్

తెలుగు రాష్ట్రాల్లో గోదావరి–బనకచర్ల ప్రాజెక్ట్ అంశం రాజకీయంగా హీట్ పుట్టిస్తోంది. ఈ అంశంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలకు మంత్రి వాకిటి శ్రీహరి అదిరిపోయే గట్టి కౌంటర్ ఇచ్చారు. బనకచర్లపై ఎక్కడైనా చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో హరీశ్ రావే తడబడినట్లు స్పష్టంగా కనిపిస్తోంది అంటూ విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ అధినేత

మిగతా 2వ పేజీలో..



2 లో..

## షేక్ హసీనాకు 6 నెలల జైలు

### శిక్ష విధించిన బంగ్లాదేశ్ కోర్టు

## కనీస భద్రతా ప్రమాణాలు పాటించడం లేదు

- పాశమైలారం ఘటన కేసు
- ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలు

తెలంగాణ చరిత్రలోనే అత్యంత విషాదకర ఘటనలలో ఒకటిగా నిలిచిన పాశమైలారం ప్రమాద ఘటనపై పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ లో సంచలన విషయాలు వెలుగుచూశాయి. సిగాచీ ఫ్యాక్టరీలో సరైన ప్రమాణాలు పాటించట్లేదని పోలీసులు వెల్లడించారు.



2 లో..

## యూరియా ఇచ్చి రైతులను ఆదుకోండి

- కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో వ్యవసాయ పనులు వేగం అందుకొంటున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో యూరియా కోరత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. దీంతో రాష్ట్రానికి సరిపడేంత యూరియాను కేటాయించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు.



2 లో..

## తగ్గనున్న పలు సరుకుల ధరలు?

- జిఎస్టీ తగ్గించే యోచనలో కేంద్రం
- టూత్‌పేస్ట్, పౌడర్ ధరలకు ఉపశమనం
- పలు ఎలక్ట్రిక్ పరికరాల రేట్లు కూడా!

ఈ ఏడాది ఆదాయ పన్నుల రాయితీల రూపంలో మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కల్పించిన కేంద్ర ం మరో చర్యకు సిద్ధమవుతోంది. జీఎస్టీ తగ్గించాలని భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.




2 లో..

# షేక్ హసీనాకు 6 నెలల జైలు

## శిక్ష విధించిన బంగ్లాదేశ్ కోర్టు

(నేటి ప్రభాత సూర్య-జనరల్ డెస్క్)



ప్రధాన మంత్రి పదవీ చేజారక బంగ్లా దేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. తాజా గా మరో సమస్య వెంటాడుతోంది. కోర్టు ధిక్కరణ కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధా నమంత్రి షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్షను బుధవారం బంగ్లాదేశ్ కోర్టు విధించింది. అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ) ఈ తీర్పును ప్రకటించింది. అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్-1 ఛైర్మ జస్టిస్ ఎండీ గోలాం మోర్తుజా మొజుందర్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం షేక్ హసీనాకు 6 నెలల శిక్షను ఖరారు చేసింది. షేక్ హసీనాకు విధించిన శిక్ష ఆమె అరెస్ట్ లేదా లొంగిపోయిన రోజు నుంచి అమల్లోకి వస్తుంది. షేక్ హసీనాతో పాటు గాయిబంధాలోని గోబిందాగంజ్‌కు చెందిన షకీల్ అకాండ్ బుల్బుల్‌కు కూడా అదే కోర్టు ధిక్కరణ నియమం కింద రెండు నెలల జైలు శిక్షను ట్రిబ్యునల్ విధించింది. బుల్బుల్ ఢాకాకు చెందిన రాజకీయ వ్యక్తి.. అవామీ లీగ్ విద్యార్థి విభాగమైన బంగ్లాదేశ్ ఛాత్ర లీగ్(బీసీఎల్)తో సంబంధం కలిగి ఉన్నాడు. గతేడాది అక్టోబర్‌లో షేక్ హసీనా, షకీల్ బుల్బుల్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ లీక్ కావడం, దానిపై ఆధారాలు వెలుగులోకి రావడంతో ఆమెపై కోర్టు ధిక్కార కేసు నమోదైంది. ఆ ఆడియోలో షేక్ హసీనాగా గుర్తించబడిన ఒక గొంతు ఇలా అన్నట్లు నివేదించబడింది. "నాపై 227 కేసులు దాఖలయ్యాయి. కాబట్టి నాకు 227 మందిని చంపడానికి లైసెన్స్ లభించింది" అన్నట్లు ఈ లీకైన ఆడియోలో ఉంది. ఈ ప్రకటన కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు ప్రాసిక్యూషన్ వాదించింది. గతేడాది రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని పదవిని కోల్పోయి దేశం వీడిన షేక్ హసీనా ఇండియాలో ఆశ్రయం పొందుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో షేక్ హసీనాతో పాటు అప్పటి నేతలు, సలహాదారులు , సైనికాధికారులపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. ఢాకా కేంద్రంగా ఉన్న అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇప్పటికే షేక్ హసీనాకు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. స్వదేశానికి రప్పించేందుకు మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఒక కేసులో షేక్ హసీనా దోషిగా తేలడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

# కనీస భద్రతా ప్రమాణాలు పాటించడం లేదు

## పాశమైలారం ఘటన కేసు ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలు

(నేటి ప్రభాత సూర్య-క్రైం బ్యూరో)

తెలంగాణ చరిత్రలోనే అత్యంత విషాదకర ఘటనలలో ఒకటిగా నిలి చిన పాశమైలారం ప్రమాద ఘటనపై పోలీసులు నమోదు చేసిన ఎఫ్ ఐఆర్‌లో సంచలన విషయాలు వెలుగుచూశాయి. సిగాచీ ఫ్యాక్టరీలో సరైన ప్రమాణాలు పాటించట్లేదని పోలీసులు వెల్లడించారు. ఇక ప్రమాదం జరిగిన తర్వాత అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునేందుకు కూడా ఫ్యాక్టరీలో సరైన మార్గం లేదని పేర్కొన్నారు. మెషినరీ పాతది కావడం, కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపో వడమూ ప్రమాదానికి ప్రధాన కారణమన్నారు. కంపెనీ ఉద్యోగులు ఇదే విషయాన్ని యాజమాన్యం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వాటినే ఉపయోగించినట్లు ఎఫ్ఐఆర్‌లో పోలీసులు వెల్లడిం చారు. ఇదిలావుంటే సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలడం వల్ల ఈ ప్రమాదం చోటు చేసుకోగా.. పేలుడు తీవ్రతకు మూడు అంతస్తుల అడ్మినిస్ట్రేటివ్ భవనం పూర్తిగా కుప్పకూలిపోయింది. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఫ్యాక్టరీలో ఘాటైన వాసనలు వ్యాపించడంతో చుట్టు పక్కల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రమాద సమ యంలో ఫ్యాక్టరీలో దాదాపు 100కు పైగా కార్మికులు పని చేస్తున్నట్లు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఇప్పటి వరకు 40 కార్మికులు మరణించారు. మృతుల్లో బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన కార్మికులు ఉన్నారు. చాలా మృతదేహాలు గుర్తు పట్టలేని స్థితిలో ఉండటంతో, వాటిని గుర్తించడానికి డీఎన్ఏ పరీ క్షలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదే శాల మేరకు సిగాచి కంపెనీ మృతుల కుటుంబాలకు రూ. 1 కోటి పరిహారం ప్రకటించింది.

# మేడారం మహాజాతర తేదీలు ఫిక్స్

## 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర

(నేటి ప్రభాత సూర్య-జనరల్ బ్యూరో)

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. ములుగు జిల్లా, తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతర 2026 జనవరి 28 నుంచి 31 వరకు జరుగుతుంది. ములుగు జిల్లాలోని మేడారంలో జరిగే ఈ గిరిజన జాతరకు దేశం నలుమూలలనుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. కాకతీయ రాజుల కాలం నాటి సమ్మక్క సారలమ్మల త్యాగాలను స్మరించుకుంటూ ఈ జాతరను ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. దీనిని తెలంగాణ కుంభమేళాగా అభివర్ణిస్తారు. మేడారం జాతర సుమారు 900 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన గిరిజన పండుగ. కాకతీయ రాజుల కాలంలో పన్నుల వసూలుకు వ్యతిరేకంగా సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవింద రాజు వంటి వనదేవతలు తమ ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారనే కథ దీని వెనుక ఉంది. వారి త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తారు. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, గిరిజనుల ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తికి ప్రతీక. ఈ జాతరను తెలంగాణ కుంభ మేళా గానూ అభివర్ణిస్తారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా గుర్తింపు పొందింది. భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుండటంతో 2025 ఫిబ్రవరిలో మేడారంలో మినీ జాతర నిర్వహించారు.

# జిఎస్టీ తగ్గించే యోచనలో కేంద్రం

**న్యూఢిల్లీ :** ఈ ఏడాది ఆదాయ పన్నుల రాయితీల రూపంలో మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కల్పించిన కేంద్ర ప్రభుత్వం మరో చర్యకు సిద్ధమవుతోంది. మధ్యతరగతి, తక్కువ ఆదాయ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వస్తు సేవల పన్ను(జీఎస్టీ) తగ్గించాలని భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 12 శాతం జీఎస్టీ స్లాబ్‌ను పూర్తిగా తొలగించడం లేదా ప్రస్తుతం 12 శాతం పన్ను విధించబడుతున్న అనేక వస్తువులను దిగువన 5 శాతంలోకి తిరిగి చేర్చడం వంటి వాటి గురించి కేంద్రం ఆలోచిస్తోంది. ఈ అరేంజ్మెంట్ మధ్యతరగతి, ఆర్థికంగా బలహీన వర్గాలు ఉపయోగించే టూత్‌పేస్ట్, టూత్ పౌడర్, దుగులు, కుట్టు యంత్రాలు, ప్రెషర్ కుక్కర్లు, వంటగది పాత్రలు, ఎలక్ట్రిక్ ఐరన్‌లు, గీజర్‌లు, చిన్న సామర్థ్యం గల వాషింగ్ మెషీన్లు, సైకిళ్లు, రూ.1,000 కంటే ఎక్కువ ధర కలిగిన రెడీమేడ్ దుస్తులు, రూ. 500 నుండి రూ. 1,000 మధ్య ధర కలిగిన పాదరక్షలు, స్టేషనరీ వస్తువులు, టీకాలు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణాలు వంటి వాటి ధరలు తగ్గే అవకాశం ఉంది. మార్పులు అమలు చేయబడితే ఈ వస్తువులు చాలా వరకు తక్కువ ధరలకు వస్తాయి.

# చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దీంతో 5,691మంది చేనేత కార్మికులకు లబ్దిచేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల (అసలు, వడ్డీ కలిపి)కే మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్ధిదారుల వెరిఫికేషన్ పక్రియ కొనసాగు తుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫిని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణమాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖల నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు తెలియజేశారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## టిడిపి శ్రేణులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపు

**దెందులూరు (ఏలూరు జిల్లా), జులై 02, నేటి ప్రభాత సూర్య :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం లక్ష్మీపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు" సమీక్ష సమావేశానికి ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. బీసీ సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం బడ్జెట్లో రూ.47,456 కోట్లు కేటాయించిందని, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని ఎంపీ తెలిపారు. మహిళా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డ్వాక్రా మహిళలకు రూ.28 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు, 13 నుంచి 11 శాతానికి వడ్డీ తగ్గించి స్త్రీనిధి ద్వారా రూ. 4,500 కోట్లు రుణాలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందని ఎంపీ స్పష్టంచేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో రూ.9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని, తద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి దెందు లూరు నియోజక వర్గం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఎంపీగా చట్టసభలో అడిగిపెట్టిన తరువాత ఇప్పటి



వరకు దెందులూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటే రాష్ట్ర అభివృద్ధికి డోకా లేకుండా ఉంటుందని ఎంపీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ గారపాటి రామసీత, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మహేష్ యాదవ్, నాయకులు ప్రజాప్రతినిధులు, నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్క నెలైనా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేయండి

మొదటిపేజీ తరువాయి..

ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందులో భాగంగా నిమ్స్‌లో అదనపు బ్లాక్ నిర్మాణంతో పాటు, ఎల్బీనగర్, సనత్ నగర్‌లలో కొత్త ఆసుపత్రులను నిర్మిస్తున్నామని చెప్పారు. త్వరలో 25 కొత్త ఆసుపత్రులు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఇది ప్రభుత్వ ఆసుపత్రుల సామర్థ్యాన్ని పెంచి, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి దోహదపడుతుందన్నారు. నగరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. రాబోయే వందేళ్లలో తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందాలనే దానిపై 'తెలంగాణ రైజింగ్ - 2047' పేరుతో ఒక విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌లో హెల్త్ టూరిజంకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. హైదరాబాద్ నగరం ఇప్పటికే దేశంలోనే ఒక ప్రముఖ వైద్య కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో హెల్త్ టూరిజంకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తెలంగాణను గ్లోబల్ హెల్త్ హబ్‌గా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ఫార్మా సూటికల్స్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికే అత్యుత్తమ నగరంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సాధించిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నాలుగు కోవిడ్ వ్యాక్సిన్లు ఇక్కడే తయారయ్యాయనీ గుర్తు చేశారు. 1961లో అప్పటి కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ లో ఐడీపీఎల్ ఏర్పాటు చేసిందని, దాని వల్లే ఫార్మారంగంలో హైదరాబాద్ అగ్రస్థానానికి ఎదిగిందని అన్నారు.

# మోదీ ఫారిన్ టూర్.. దశాబ్దంలోనే సుదీర్ఘ పర్యటన

(నేటి ప్రభాత సూర్య-జనరల్ డెస్క్)

మరోసారి భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటను వెళ్తున్నారు. ఈ సారి సుదీర్ఘపర్యటనకు ప్రధాని శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో పర్యటిస్తారు. బ్రిక్స్ సదస్సులో పాల్గొంటారు. గ్లోబల్ సౌత్ దేశాలతో సంబంధాలు బలోపేతం చేసుకోవడం, వాణిజ్యం, రక్షణ, ఉగ్రవాద నిరోధక చర్యలపై దృష్టి సారిస్తారు. మూడు దశాబ్దాల తర్వాత పశ్చిమాసియాలో భారత ప్రధాని తొలి పర్యటన ఇదే కావడం విశేషం. ఇదిలావుంటే ప్రధాని మోదీకి ఈ పదేళ్ల కాలంలో ఇదే అత్యంత సుదీర్ఘ పర్యటనగా నిలవనుంది. జులై 2 నుంచి 9 వరకు అనగా 8 రోజుల్లో ఆయన ఐదు దేశాలలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా.. గ్లోబల్ సౌత్ దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవడం, వాణిజ్యం, రక్షణ, ఎనర్జీ వంటి రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడంతో పాటు ఉగ్రవాద నిరోధక చర్యలపై మోదీ దృష్టి సారించనున్నారు. అలానే సుమారు మూడు దశాబ్దాల తర్వాత పశ్చిమాసియాలో భారత ప్రధాని తొలి పర్యటనగా ఇది నిలవనుంది. మోదీ పర్యటన జులై 2న ఘనా నుంచి ప్రారంభమై జూలై 9న నమిబియాలో ముగుస్తుంది. గతంలో మోదీ జులై 2015లో ఆరు దేశాల్లో పర్యటించారు. మళ్లీ పదేళ్ల తర్వాత మోదీ ఇంత సుదీర్ఘ పర్యటనకు వెళ్తున్నారు. 5 దేశాల టూర్ గురించి మోదీ ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. 'రానున్న కొన్ని రోజులు నేను.. ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ నమీబియాలో దేశాల్లో నిర్వహించే వివిధ ద్వైపాక్షిక, ఇతర కార్యక్రమాల్లో పాల్గొనబోతున్నాను. ప్రపంచ నాయకులతో మాట్లాడటానికి, మన దేశాన్ని మెరుగుపరచడానికి ఉన్న మార్గాలను చర్చించడానికి నేను ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అని రాసుకొచ్చారు.

# 17న రైల్‌రోకో

మొదటిపేజీ తరువాయి..

హామీ ఇచ్చారు. ఈ రైల్ రోకో కార్యక్రమంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొనాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌రావుదే బాధ్యత అని కవిత స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా అని గుర్తు చేశారు. అయితే వైరా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఆలోచించండి.. అంతేకానీ బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసుల గురించి కాదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు కవిత చురకలంటించారు. పోలవరం - బనకచర్ల నీటి విషయంలో ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు మాట్లాడాలని ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ఇస్తామని అనేక సభలలో ఆ పార్టీ నేతలు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మరణం బీఆర్ఎస్ పార్టీతోపాటు ఖమ్మం జిల్లాకు తీరని లోటన్నారు. మదన్ లాల్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు. మదన్‌లాల్ కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా కవిత భరోసా ఇచ్చారు. ఇదిలావుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకోకు బీఆర్ఎస్ పార్టీ పిలుపు నిచ్చింది.

# యూరియా ఇచ్చి ఆదుకోండి

## కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

(నేటి ప్రభాత సూర్య-జనరల్ బ్యూరో)

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో వ్యవసాయ పనులు వేగం అందుకొంటున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. దీంతో రాష్ట్రానికి సరిపడేంత యూరియాను కేటాయించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. యూరియా కొరతను అధిగమించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని కేంద్ర కెమికల్ అండ్ ఫర్టిలైజర్స్ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డాకు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు మంత్రి లేఖలు రాశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రాష్ట్రంలో యూరియా అవసరం అంతకంతకు పెరిగిపోయిందని తెలిపారు. అరకొర సరఫరా కారణంగా రాష్ట్రంలో దాదాపు 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. తాజాగా జులై నెలకు నిర్దేశించిన సప్లై ప్లాన్ ప్రకారం రాష్ట్రానికి 1.60 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్ టన్నుల కోటాను కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిందని, అందులో ఇప్పటి వరకు 3.06 లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయిందని చెప్పారు. అరకొర సరఫరా కారణంగా రాష్ట్రంలో దాదాపు 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తాజాగా జులై నెలకు నిర్దేశించిన సప్లై ప్లాన్ ప్రకారం రాష్ట్రానికి 1.60 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందన్నారు. కానీ అందులో 60 శాతం ఇంపోర్టెడ్ యూరియాను కేటాయించటం ఆందోళన కలిగిస్తోందని లేఖలో పేర్కొన్నారు. దిగుమతుల ద్వారా రాష్ట్రానికి రావాల్సిన యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే పరిస్థితి లేదని, ఇప్పటివరకు ఆ యూరియాను రవాణా చేసేందుకు అవసరమైన నౌకల కేటాయింపు జరగలేదని లెటర్‌లో ప్రస్తావించారు. దీంతో ఖరీఫ్ పంటలకు అనువైన సమయంలో యూరియా కొరత రైతులను ఆందోళనకు గురి చేస్తోందని మంత్రి తుమ్మల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. యూరియా సరఫరాపై కేంద్రం తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జులై నెలకు కేటాయించిన 0.97 లక్షల మెట్రిక్ టన్నుల ఇంపోర్టెడ్ యూరియాకు నౌకలను కేటాయించాలని కోరారు. ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి తెలంగాణకు స్వదేశీ యూరియా సరఫరాను 30,800 టన్నుల నుంచి 60,000 టన్నులకు పెంచాలని వినతి చేశారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు తలెత్తిన యూరియా లోటును భర్తీ చేయడానికి అదనపు కోటాను కేటాయించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లేఖలో కోరారు.

# టెన్త్‌తో ఆపేస్తామంటే కుదరదు

మొదటిపేజీ తరువాయి..

తీసుకోవాలని అన్నారు. ఇంటర్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చ పెడతామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అనంతరం యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను సీఎం పరిశీలించారు. ప్రతి పాఠశాల ముందు భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. రాష్ట్రంలో పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని ఈ మేరకు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అబ్బాయిలకు ఒకటి, అమ్మాయిలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను సీఎం పరిశీలించారు. పలు మార్పుల్ని చెప్పారు. వీలైనంత త్వరగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# వీసా విద్యార్థులకు మరో గండం

## పరిమిత కాలపు వీసాలను విధించే యోచనలో ట్రంప్

**వాషింగ్టన్ :** అమెరికాలో చదువుల కోసం ప్రయత్నిస్తున్న విద్యార్థులకు అగ్రరాజ్యం మరోషాక్ ఇవ్వబోతోంది. అగ్రరాజ్యంలో ఉంటున్న విదేశీ విద్యా ర్థులపై మరో ఆంక్షల కత్తి వేలాడుతోంది. ఇప్పటికే వీసాల జారీకి 'సోషల్ మీడియా వెట్టింగ్'ను కఠినంగా అమలుచేస్తోన్న అగ్రరాజ్యం.. తాజాగా మరో మార్పు తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. విద్యార్థి వీసాలకూ పరిమిత కాల గడువు విధించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు చేసింది. దీంతో విదేశీ విద్యార్థులకు కొత్త గుబులు పట్టుకుంది. దీనిప్రకారం చదువుకునే సమయం వరకే వీసా అనుమతులు ఉండనున్నాయి. ఈ ప్రతిపాదనలపై న్యాయనిపుణులు, విద్యార్థుల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ మార్పుల వల్ల విద్యార్థులపై అదనపు భారం పడుతుందని, అనవసరపు గందరగోళానికి దారితీస్తుందని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా.. ఈ మార్పులు అమల్లోకి వస్తే భారతీయ విద్యార్థులపై అధిక ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రస్తుతం 3.3లక్షల మందికి పైగా భారతీయులు అమెరికా వర్సిటీల్లో చదువుకుంటున్నారు. ప్రస్తుతం ఎఫ్-1 వీసాలపై అమెరికాలో ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు, జే-1 వీసాలపై వచ్చిన ఎక్స్ఛేంజ్ విజిటర్లకు 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' వెసులుబాటు ఉంది. అంటే..వారు ఎంతకాలం చదవాలనుకుంటే లేదాఇంటర్న్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలనుకుంటే.. అంతకాలం అగ్రరాజ్యంలో ఉండే ఛాన్స్ ఇంతవరకు ఉంది. ఎక్స్ఛేంజ్ విజిటర్స్‌గా వచ్చే విద్యార్థులు, ప్రొఫెసర్లు, స్కాలర్లు, స్పెషలిస్ట్‌లు, ట్రైనీలు, ఇంటర్న్‌లు, ఫిజీషియన్లకు కూడా ఈ సదుపాయం వర్తిస్తుంది. అయితే, ఈ ఫ్లెక్సిబుల్ స్టూడెంట్ వీసా సిస్టమ్‌లో మార్పులు తీసుకొచ్చేందుకు ఇప్పుడు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ విభాగం సిద్ధమైంది. విద్యార్థి వీసాలకు కూడా గడువు విధించేలా 'పరిమిత కాల నివాస అనుమతి'తో కూడిన వీసాలను మంజూరుచేయాలని ప్రతిపాదించింది. అంటే, ఇకపై విద్యార్థి వీసాలకు కూడా టైం లిమిట్ విధించనున్నారు.

# చర్చకు ఎక్కడైనా సిద్ధం..

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్ గతంలో చేపల పులుసు తినడానికి రాయలసీమకు వెళ్లి. రాయలసీమను రత్నాలసీమగా మార్చుతానని చెప్పిన మాటలను ఆయన గుర్తుచేశారు. కృష్ణా నది జలాలపై వచ్చే వారం ప్రత్యేకంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే బీజేపీపై కూడా శ్రీహరి విమర్శలు గుప్పించారు. బీసీల పట్ల బీజేపీ పార్టీ అవలంబిస్తున్న పక్షపాత వైఖరిని తీవ్రంగా ఖండించారు. కులగణన సర్వే జరిగిన తర్వాత కూడా బీసీలకు బీజేపీ అన్యాయం చేస్తోందని.. రాష్ట్ర అధ్యక్ష పదవి విషయంలో కూడా ఆ పార్టీ మొసలి కన్నీళ్లు కారుస్తోంది అంటూ ధ్వజమెత్తారు.

# అసెంబ్లీ పెట్టు.. చర్చిద్దాం

మొదటిపేజీ తరువాయి..


మిగలకు.నీళ్లలో తెలంగాణకు అన్యాయం చేయకు, నిజాయితీగా పని చేయి. కుక్క తోక వంకర అన్నట్లు అబద్దాలు మాట్లాడటం బంద్ చేయ్ అని సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు. కృష్ణాలో 299:512 టీఎంసీల ద్రోహం కాంగ్రెస్ పార్టీదే అని ఆయన ధ్వజమెత్తారు. 299 టీఎంసీలకు బీఆర్ఎస్ ఒప్పుకున్నది అని ఎవరైనా అంటే నాలుకచీరేస్తామని హెచ్చరించారు. నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు. ఉత్తమ్ కుమార్ రెడ్డి తాను కూడా రేవంత్ రెడ్డి లాగా అబద్దాలు మాట్లాడి ముఖ్యమంత్రి అవుదామని చూస్తున్నట్లు ఉన్నడు. ఎంతో కష్టపడి సీతారామకు అనుమతులు తెచ్చినం అని గొప్పలు చెప్పుకుంటున్నడు. 2023లోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్, సీతమ్మ సాగర్‌కు 25 అనుమతులు వచ్చాయి. ఇందులో హైడ్రాలజీ, పర్యావరణం సహా అన్ని అనుమతులు ఉన్నాయి. అసెంబ్లీలో మాట్లాడుదామా అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. రేపు ఉదయం అసెంబ్లీ పెడితే నేను చర్చించేందుకు సిద్ధం. కానీ ఒక్క కండీషన్ మైక్ కట్ చేయొద్దు. 15 రోజులు కృష్ణా,15 రోజులు గోదావరి మీద మొత్తం నెల రోజులు మాట్లాడుదాం. రేపే పెట్టు అసెంబ్లీ, ఎంత సేపైనా మాట్లాడు. అడ్జర్న్ చేయొద్దు, పారిపోవద్దు. మీరు ప్రజెంటేషన్ చేయి, మాకు ప్రెజెంటేషన్ చేసే అవకాశం ఇవ్వు. మీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అంటున్నడు, బనకచర్ల మీద ఉత్తరాలు రాయడం కాదు, చంద్రబాబు కోవర్టులు ఉన్నరు తెలంగాణలో అంటున్నడు. ఆ కోవర్టు ఎవరో అనిరుద్ చెబితే బాగుటుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ ఈ రేవంత్ రెడ్డి. అబద్దాల వైరస్‌కు విరుగుడు బీఆర్ఎస్ అనే టీకా ఉందన్నారు. బయట వాళ్లకు సద్దులు కడుతూ ఇంటి మనిషిపై నిందలు వేస్తున్నడు రేవంత్ రెడ్డి. తెలంగాణ సాధించింది కేసీఆర్, సెక్షన్ 3 సాధించి కృష్ణాలో నీటి వాటా సాధించేందుకు కృషి చేశారు కేసీఆర్. 299:512 హక్కుల విషయంలో కేసీఆర్, హరీశ్ రావు సంతకం పెట్టిండు అని చూపిస్తవా, నేను పదవికి రాజీనామా చేస్తా అని సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్ విసిరారు. గోదావరిలో 968 టీఎంసీలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అయితే, కృష్ణాలో 299:512 ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదే కదా..? 2013 నవంబర్ 18న నాడు ఉమ్మడి ఏపీ జస్టిస్ శ్రీ కృష్ణ కమిటీకి రిపోర్టు ఇచ్చింది. ఇదే రిపోర్టును శాసనసభలోనూ పెట్టారు. తెలంగాణకు కృష్ణాలో 299, ఏపీకి 512 ఇచ్చినం అని ఉంటుంది. ఎవరు మరణ శాసనం రాశారు. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అన్ని డ్యాక్యుమెంట్లు విడుదల చేసేందుకు నేను సిద్ధం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ నీటి హక్కులు కాపాడంలో మీడియా క్రియాశీలక పాత్ర పోషించాలని చేతులెత్తి మొక్కుతున్నా. అడ్ హక్‌కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞాని రేవంత్ రెడ్డి. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో ఉంటుంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు నీ అడ్వైజర్. తెలంగాణ హక్కులకు ఆనాడు వ్యతిరేకంగా మాట్లాడిండు. తెలంగాణ హక్కులను కాలరాసిన వ్యక్తిని సలహాదారుడిగా పెట్టుకున్నవు. బాబు చెప్పు చేతుల్లో ఉన్నవా, తెలంగాణకు పని చేస్తున్నవా. గురుదక్షిణ చెల్లించాలనే తపనే తప్ప నీకు తెలంగాణ నీటి ప్రయోజనాలు పట్టవు. కేఆర్ఎంబికి ప్రాజెక్టులు అప్పగించాలని జోషి అంటే, లేదు లేదు అప్పగించాలని చెప్పిన వ్యక్తి ఆదిత్యా నాథ్ దాస్. అలాంటి వ్యక్తిని సలహాదారుడిగా పెట్టుకున్నడు. ఈ తాత్కాలిక ఒప్పందంపై సంతకం ఎవరు పెట్టారు మీ సలహాదారుడు. కానీ రేవంత్ రెడ్డి నేను పెట్టిన, కేసీఆర్ పెట్టిండు అంటుండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరినం. తెలంగాణ పట్ల మా చిత్తశుద్ధికి, నిజాయితీకి నిదర్శనం ఇది. 299 కాక, 581 టీఎంసీలు మాకు కావాలని, ఈ లెక్కంత తేలాలంటే ట్రిబ్యునల్ వేసి పంచాలని 22 పేజీల లేఖ రాసినం. 299ని మేం ఒప్పుకోలేదు. ఇది కాంగ్రెస్ పార్టీ రాసిన మరణ శాసనం. తాత్కాలిక ఒప్పందాన్ని చూపి శాశ్వత ఒప్పందం అని అబద్దాలు చెబుతున్నడు రేవంత్ రెడ్డి. 299 లెక్కుకు ద్రోహి ఆదిత్యానాథ్ దాస్, అయన పెట్టిందే ఈ రాచపుండు. ట్రిబ్యునల్ వేయడంలో ఆలస్యం అవుతుందని మొదటి అపెక్స్ కౌన్సిల్ 2016లో చెప్పినం. రెండో అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో అడిగితే షెకావత్ సుప్రీం కోర్టులో కేసు వాపస్ తీసుకోవాలని చెప్పిండు. అప్పుడు కేసు విత్ డ్రా చేసుకొని, సెక్షన్ 3ని సాధించింది బిఆర్ఎస్. 299 శాశ్వత ఒప్పందం మేము చేసుకుంటే, సెక్షన్ 3 ఎందుకు అడిగాము, అపెక్స్ కౌన్సిల్ ఎందుకు పోయాము, ఎందుకు సుప్రీంకు పోయాము. సెక్షన్ 3పై తెలంగాణ వాదనలు ముగింపు దశలో ఉన్నాయి. 2025లో ఈ ఏడాది 763 టీఎంసీలు మనకు వచ్చే అవకాశం ఉంది. ఈ అమాయక చక్రవర్తి 500 టిఎంసీలు చాలు అని అన్నడని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి తెలంగాణ నీటి ప్రయోజనాలు దెబ్బ తీసారు. ఆనాడు మేడిగడ్డలోని 85 పిల్లర్లలో ఒక్క పిల్లర్ కుంగితే వెంటనే ఎన్డీఎస్ఏకు లేఖ రాసిండు కిషన్ రెడ్డి. ఎస్ఎల్బీసీ భవిష్యత్తు ప్రశ్నార్థకం అయితే ఎందుకు మాట్లాడవు కిషన్ రెడ్డి, ఎందుకు ఎన్డీఎస్ఏకు లేఖ రాయవు. 5000 కోట్ల ప్రాజెక్టు ఆగం అయితే ఎందుకు మాట్లాడవు. కిషన్ రెడ్డి, రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటి..? పియ్యర్ కుంగితే ఎన్డీఎస్ఏ వచ్చింది, ప్రాజెక్టు కుంగితే ఎందుకు రారు. కృష్ణాలో గత పదేండ్లలో ఎప్పుడూ వాడనంత తక్కువ నీటిని 28శాతం వాడిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఉన్న తాత్కాలిక ఒప్పందం ప్రకారం కూడా నీళ్లు వాడని దద్దమ్మ ప్రభుత్వం మీది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## 15 ఏళ్ల తర్వాత కొత్త మామిడిపల్లిలో సర్కారు బడి తిరిగి ప్రారంభం



**మంచిర్యాల జిల్లా నేటి ప్రభాత సూర్య ప్రతినిధి జులై 2:**
దండేపల్లి మండలంలోని కొత్త మామిడిపల్లి గ్రామంలో 15 ఏళ్ల క్రితం మూతపడిన ప్రభుత్వ పాఠశాల మళ్లీ విద్యా వెలుగులు చిమ్మనుంది. గ్రామస్థుల చిరకాల ఆశ నెరవేరింది. పాఠశాల పునఃప్రారంభానికి స్థానికులు ఐక్యంగా ఉద్యమించి, అధికారులను కదిలించారు.బుధవారం గ్రామంలో ఆహ్లాదకర వాతావరణంలో పాఠశాల పునఃప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (%వీజూ%) చిన్నయ్య, స్థానిక %వా×% తహసీనొద్దీన్, మాజీ %గ్రుజ% సభ్యురాలు నాగరాణి, మాజీ సర్పంచ్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, యువత సైతం ఉత్సాహంగా హాజరయ్యారు.అధికారులు ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, “మీ పిల్లలను సర్కార్ బడిలో చేర్పించి, వారికి మంచి విద్యను అందించండి. ఇది వారి భవిష్యత్తుకు మెరుగైన బాట వేస్తుంది” అని పిలుపునిచ్చారు.ఇక నుంచి గ్రామంలో విద్యలో వెలుగు తేజంగా మారనుండగా, పిల్లల చప్పుళ్లతో పాఠశాలమరలజీవం పోనుంది.

## హెడ్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



**మందమర్రి. నేటి ప్రభాత సూర్య ప్రతినిధి.జులై 2:**
కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న హెడ్ కుక్ పోస్టుకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి దత్తు మూర్తి తెలిపారు.అభ్యర్థులు తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణులై, స్థానికులై ఉండాలి అని ఆయన స్పష్టం చేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు జూలై 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు సంబంధిత ధ్రువపత్రాలతో కలసి స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి.ఆసక్తిగల మరియు అర్హత కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## ఫార్మా పేలుడులో దండేపల్లి వాసి మృతి

**మంచిర్యాల జిల్లా.దండేపల్లి నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి జూలై 2:**



సంగారెడ్డి జిల్లా పాశ మైలారంలోని సిగాచి రసాయన పరిశ్రమలో మంగళవారం ఉదయం జరిగిన ఘోర పేలుడు ప్రమాదంలో దండేపల్లి గ్రామానికి చెందిన కొజ్జా కేశవులనాగేశ్వరరావు (52) అనే ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదం పరిశ్రమలో తీవ్ర కలకలం రేపింది. మృతుడు ఎమ్మెస్సీ కెమిస్ట్రీ విద్యార్హత కలిగినవాడిగా, తన వృత్తిజీవితం సిర్పూర్ పేపర్ మిల్లులో ప్రారంభించాడు. కొంతకాలం తర్వాత శిగాచి ఫార్మా సంస్థలో క్వాలిటీ సెల్ విభాగంలో పని చేయడం ప్రారంభించి గత పదేళ్లుగా నిరంతరాయంగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రమాద సమయంలో నాగేశ్వరరావు విధుల్లో ఉండగా, భారీ పేలుడు సంభవించి తీవ్ర గాయాల కారణంగా ప్రాణాలు కోల్పోయినట్లు సహోద్యోగులు తెలిపారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పరిశీలనలు ప్రారంభించారు. పరిశ్రమ యాజమాన్యం మాత్రం ఇప్పటివరకు అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. నాగేశ్వరరావుకు భార్య హేమలత, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఒక్కసారిగా కుమారుడిని కోల్పోయిన కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ప్రమా దానికి కారణాలపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టాలని స్థానికులు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటించకపోతే ఇలాంటివే జరుగుతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తరగతి గదులలో చెత్తబుట్టలు తప్పనిసరి



**మంచిర్యాల జిల్లా::నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి. జులై 2.**
పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు ప్రభుత్వ విద్యాసంస్థల పరిపాలనపై శ్రద్ధ చూపిస్తున్నారు. బుధవారం లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ కళాశాల, బాలికల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఆయన, తరగతి గదులలో చెత్తబుట్టలు తప్పనిసరిగా ఉంచాలని అధికారులకు సూచించారు.పాఠశాల, కళాశాల ఆవరణల్లో చెత్త వేయకుండా పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుంటే మెరుగైన భవిష్యత్తు సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చి విద్యా ప్రాంగణాలను శుభ్రంగా, శ్రమపూర్వకంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

## రైతు భీమా కోసం అధికారులు విచారణ



**మంచిర్యాల జిల్లానేటి ప్రభాత సూర్య ప్రతినిధి. జులై 2**
దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ రెవెన్యూ సేవకుడు నల్ల నీలయ్య (వయసు 54) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన రైతుగా కూడా నమోదు కావడంతో ప్రభుత్వం అమలు చేస్తున్న “రైతు భీమా” పథకం కింద అర్హత ఉన్నారు.బుధవారం గ్రామానికి వచ్చిన తాళ్లపేట ఏఈవో (వ్యవసాయ విస్తరణాధికారి) గోపతి శ్రీకన్య, మృతుడి ఇంటికి వెళ్లి రైతు భీమా కోసం అవసరమైన వివరాలను సేకరించి, ఆన్లైన్లో నమోదు చేశారు. ఈ పథకం కింద మృతుడి కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం ప్రభుత్వం అందజేస్తుందని ఆమె తెలిపారు.

# ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### టిడిపి శ్రేణులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపు



**దెందులూరు (ఏలూరు జిల్లా) జులై 02 నేటి ప్రభాత సూర్య :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం లక్ష్మీపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన “సుపరిపాలనలో తొలి అడుగు” సమీక్ష సమావేశానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. “సుపరిపాలనలో తొలిఅడుగు” కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. బీసీ సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం బడ్జెట్లో రూ.47,456 కోట్లు కేటాయించిందని, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని ఎంపీ తెలిపారు. మహిళా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డ్వాక్రా మహిళలకు రూ.28 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు, 13 నుంచి 11 శాతానికి వడ్డీ తగ్గించి స్త్రీనిధి ద్వారా రూ. 4,500 కోట్లు రుణాలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని ఎంపీ స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో రూ.9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని, తద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్తో కలిసి దెందులూరు నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఎంపీగా చట్టసభలో అడిగిపెట్టిన తరువాత ఇప్పటి వరకు దెందులూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటే రాష్ట్ర అభివృద్ధికి డోకా లేకుండా ఉంటుందని ఎంపీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గారపాటి రామసీత, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మహేష్ యాదవ్, నాయకులు ప్రజాప్రతినిధులు, నియోజకవర్గం నలుమూలలనుంచిపెద్దసంఖ్యలోకార్యకర్తలు పాల్గొన్నారు.



## బహిరంగ మద్యం సేవనంపై నిషేధం

### - డీజే, డ్రోన్లపై ఆంక్షలు, ఆగస్టు 1 వరకూ పొడిగింపు



**మంచిర్యాలజిల్లా, నేటి ప్రభాత సూర్య ప్రతినిధి.జూలై 2:**
రామగుండం కమిషనరేట్ పరిధిలో మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని పోలీస్ విభాగం కఠిన చర్యలు తీసుకుంటోంది. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై ఇప్పటికే ఉన్న నిషేధాన్ని ఆగస్టు 1 వరకు పొడిగిస్తూ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నిషేధం కేవలం మద్యం సేవనకే కాదు – డీజే సౌండ్ సిస్టమ్లు, అనుమతి లేకుండా వినియోగించే డ్రోన్లు కూడా దీనిలోకి వస్తాయి. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ ఆంక్షలు మంచిర్యాల మరియు పెద్దపల్లి జిల్లాల్లో అమలులోకి వస్తాయని, నేటి నుంచే అమలు ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ప్రజలలో, ముఖ్యంగా మహిళలలో భద్రత పట్ల భరోసా కలిగించడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. పోలీసులు ఇప్పటికే విస్తృతంగా దర్యాప్తు చర్యలు చేపడుతున్నారని, ప్రజలు సహకరించాలని, ఏవైనా సందేహాలుంటే స్థానిక పోలీస్ స్టేషను సంప్రదించాలని సూచించారు.

## ముదిరాజ్ హక్కులను ప్రభుత్వం గుర్తించాలి

### - రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశ్




**మంచిర్యాల జిల్లా నేటి ప్రభాత సూర్య ప్రతినిధి. జులై 2:**
ముదిరాజ్ వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం గమనించి, హక్కుల ఉల్లంఘనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశ్ డిమాండ్ చేశారు. బుధవారం మంచిర్యాలలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.ముదిరాజ్ వర్గాన్ని గ్రూప్ డి నుంచి గ్రూప్ ఎ కేటగిరీకి తీసుకువచ్చి సమాన హక్కులు కల్పించాలని, అలాగే మత్స్య సంపదపై సంపూర్ణ హక్కులను ఇస్తూ జీవనోపాధిని నిర్ధారించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొమురయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లిలో సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

### మున్సిపల్ కమిషనర్కు మాజీ కౌన్సిలర్ తిరుపతి విజ్ఞప్తి



**మందమర్రి. నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి జులై 2**
క్యాతనపల్లి: క్యాతనపల్లి మున్సిపాలిటీ 9వ వార్డులో నెలకొన్న ప్రాథమిక సౌకర్యాల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మాజీ కౌన్సిలర్ తిరుపతి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజుకు వినతిపత్రం అందజేశారు.
అమ్మ గార్డెన్, ఆర్ఆర్ నగర్, కొత్త తిమ్మాపూర్, పాత తిమ్మాపూర్, చైతన్య కాలనీ, పద్మావతి కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ జారిపోతున్నదని, పారిశుద్ధ్య నిర్వహణ సరైన విధంగా లేదని ఆయన పేర్కొన్నారు. వ్యర్థాల నివారణ, రోజువారీ క్లీనింగ్ వంటి పనులను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. వార్డులో రోడ్లు పాడైపోయాయని, మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని, ఇంకా రోడ్లు లేని ప్రాంతాల్లో కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలని కమిషనర్ ను కోరారు.

## కార్మికులు మోదీకి గుణపాఠం చెప్పాలి



**మందమర్రి,నేటి ప్రభాత సూర్య ప్రతినిధి జూలై 2:**
జూలై 9న జరిగే దేశవ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేసి, కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి గుణపాఠం చెప్పాలని సింగరేణి ఐక్యగని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మందమర్రిలో మంగళవారం నిర్వహించిన కార్మిక సంఘాల సమావేశంలో వారు మాట్లాడారు.నాయకులు మాట్లాడుతూ, కార్మిక హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం నూతన కార్మిక చట్టాలను తీసుకొస్తోందని, కార్మిక చట్టాలను రద్దు చేసి వాటిని కార్పోరేట్ కాంట్రాక్టులకు అప్పగించేందుకు %దీజీూ% ప్రయత్నిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. కార్మికులు ఈ కుట్రలను తిప్పికొట్టాలని, సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఉద్యమాన్ని బలపర్చాలని పిలుపునిచ్చారు.

## విద్యుత్ తీగకి తగిలి రెండు జీవాలు మృతి



**మంచిర్యాల జిల్లా ::నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి జులై 2.**
భీమారం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో బుధవారం చోటుచేసుకున్న ఘటనలో, వ్యవసాయానికి సరఫరా చేస్తున్న విద్యుత్ తీగ కిందపడి ఉండటంతో, దాన్ని తాకిన రెండు జీవాలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ సంఘటనలో బాధితుడిగా భీమిని మండలం చిన్న గుడిపేటకు చెందిన గోవు కొమురయ్య గుర్తించబడ్డారు. ఈ ప్రమాదం వల్ల ఆయనకు ఆర్థిక నష్టం వాటిల్లింది. అందువల్ల విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం ఇవ్వాలని బాధితుడు విజ్ఞప్తి చేస్తున్నారు.

**నిర్దిష్టంగా అభ్యర్థన:**
ప్రాంత ప్రజలు, బాధితుడు అధికారులపై నమ్మకం ఉంచి, వెంటనే స్పందించి న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. అదే సమయంలో, విద్యుత్ తీగల నిర్వహణలో నిర్లక్ష్యం తగ్గించాలని కోరుతున్నారు, తద్వారా ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉంటాయి. అధికారులు. ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

# 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**మందమర్రి నేటి ప్రభాత సూర్య ప్రతినిధి జులై 2**
కార్మిక సంఘాల జేఏసీ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్తో ఈ సమ్మె జరుగుతున్నది. 44 కార్మిక చట్టాలను యధావిధిగా ఉంచాలని ఈనెల 9వ తేదీన జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మందమర్రి ఏఐటీయూసీ కార్యాలయంలో కార్మిక సంఘాల జైసి ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల మీడియా మిత్రుల సమావేశంలో బ్రిటిష్ కాలం నాటి చట్టాలను రద్దు చేసుకొని పోరాటాల ద్వారా 44 కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగినది. ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను రద్దు చేస్తూ 4 కోడలుగా విభజించి కార్మిక చట్టాలు లేకుండా. కార్మిక సంఘాలు లేకుండా. వేతన కమిటీలు లేకుండా కార్మికులను కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని 4 లేబర్ కోడులను రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను కాపాడుకోవాలని ఈనెల 9వ తేదీన జరుగు దేశవ్యాప్త సమ్మెను మన సింగరేణిలో సంఘటిత అసంఘటిత కార్మికులు ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులు యావత్ సింగరేణి కార్మిక వర్గం ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి, సిఐటియు, టీబీజీకేఎస్, మరియు ఐఎఫ్టియు. సంఘాల నాయకులు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐ ఎన్ టి యు సి , సెంట్రల్ కార్యదర్శి కాంపల్లి సమ్మయ్య, సిఐటియు. సెక్రటరీ నాగరాజు గోపాల్, టిపిజిపిఎస్. ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, ఐఎఫ్టియు. నాయకులు రాములు గార్లు పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడినారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మందమరి ఏరియా నాయకులు, ఏఐటీయూసీ. శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, భీమనాదుని సుదర్శనం, సి వి రమణ, పెద్దపెల్లి బానయ్య, ములకలపల్లి వెంకటేశ్వర్లు,ఐ ఎన్ టి యు సి. నాయకులు శంకర్రావు, మిట్ట. సూర్యనారాయణ, దార బిక్షపతి, పానుగంటి వెంకటస్వామి, సిఐటియు రామగిరి రామస్వామి, ఐలయ్య, టీబీజీకేఎస్.వీరారెడ్డి, తిరుపతి, అన్ని గనుల డిపార్ట్మెంట్ల పిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.



నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక



# నేరాలు నియంత్రించేందుకే సీసీ కెమెరాలు ఏర్పాటు: ఏసిపి కెవిపి రాజు



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 02):** ప్రజల భద్రత నేరాలు నియంత్రణ నిందితులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు అన్నారు. బుధవారం మండల పరిధిలో నజిక్ సింగారంలో మారుతున్న కాలానికి అనుగుణంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సీసీ కెమెరాలను అందుబాటులోకి వస్తున్నట్టు తెలిపారు. గ్రామాలలో నేరాలను నియంత్రించేందుకు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అతి తొందరగా నేరస్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఆదిరెడ్డి, హరీష్ రెడ్డి, హర్షద్ దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వారికి ఏసీబీ కేవీపీ రాజు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై ఉయ్యాల మధు, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వన్నవాడ అరుణ పాండురంగారెడ్డి, చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బిఆర్ యస్ నాయకులు కడారి శ్రీశైలం, ఆనంద్ శర్మ, రాఘవేందర్ రెడ్డి, శివ, ప్రకాష్, మాధవ్, చంద్రకాంత్ , బాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు

## దుకాణాల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు



**తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య:** ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి హెచ్చరించారు. తుర్కయంజాల్ పురపాలక సంఘం కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని కమిషనర్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్ పలు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేసి నిషేధిత సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వస్తువులు,120 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లను ప్రభు త్వం నిషేధించిన తరుణంలో వాటిని విక్రయించే వారిపై అధికారులు దాడులు నిర్వహించి జరిమానాలు విధిస్తున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు. వారి వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# కార్మికుల కుటుంబాలకు అధికారులు, పరిశ్రమల యాజమాన్యం భరోసా ఇవ్వాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 2):** హైదరాబాద్ శివారులోని సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మండలం పాశ మైలారంలోని సిగాచీ పరిశ్రమలో పేలుడు సంభవించి సుమారు 50 మందికి పైగా కార్మికులు మరణించడం తీవ్రంగా కలిచి వేసిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శవాలు గుర్తుపట్టలేని స్థితిలో మాంసపు ముద్దలుగా పడిన తీరు చూస్తుంటే అక్కడి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమ వుతుంది. ఇలాంటి సంఘటనలే గత సంవత్సరం షాద్ నగర్ లో గ్లాస్ కంపెనీలో జరిగిన దుర్ఘటనలో అనేకమంది మరణించిన తర్వాత కూడా అధికారులు అన్ని కంపెనీలు తిరిగి తనిఖీ చేసి భద్రత ప్రమాణాలు సరిగా ఉన్నాయా లేదా అని ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు అని అన్నారు. ఈ సం దర్భంగా ఫ్యాక్టరీల యజమానులు, రెవెన్యూ అధికారులు ,పోలీసు అధికారులు ఫ్యాక్టరీల భద్రత అధికారులు సమిష్టిగా ఒక కార్యక్రమాన్ని రూపొందించి తక్షణమే షాద్ నగర్ నియోజకవర్గంలోని అన్ని పరిశ్రమలను తనిఖీలు చేసి ప్రజలకు కార్మికుల కుటుంబాలకు భరోసా ఇవ్వవలసిన అవసరం ఉందని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ప్రజల నుండి ప్రజా సంఘాల నుండి ప్రతిపక్ష పార్టీల నుండి తీవ్రమైన నిరసనలు పోరాటాలు తప్పవని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి నేటి ప్రభాత సూర్యతో తెలిపారు.

# 2 లక్షల జీవనజ్యోతి బీమా అందజేత

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.



**ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూన్ 2)** ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన దుగ్యాల చంద్రయ్య అకాల మరణం చెందిన దృష్ట్యా వారి కుటుంబానికి జీవనజ్యోతి పథకం కింద రెండు లక్షల రూపాయల బీమా ఇప్పించి తల్లి సీతమ్మ పేరు మీద ఫిక్స్ డ్ డిపాజిట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి,ఉగాది స్వామి,వినోద్,నరసింహ, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో కొనసాగుతున్న 100రోజుల ప్రణాళిక



## కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు

**పీర్జాదిగూడ-నేటి ప్రభాత సూర్య:** "ఒక మార్పు అభివృద్ధికి మలుపు అను నినాదం"తో ప్రారంభమైన 100 రోజుల ప్రణాళిక 31వ రోజు విజయవంతంగా ముగిసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ టిఎస్ విఎన్ త్రిల్లేశ్వర్రావు అన్నారు. బుధవారం 31వ రోజు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ, చెత్తను వేరుచేయు విధానం, వీధికుక్కల నియంత్రణ కార్యక్రమములపై అవగాహన, గోడలపై స్వచ్ఛతపై అవగాహన కల్పించే చిత్రాలను గీయుట, నాలాల పూడిక తీయుట, ట్రేడ్ లైసెన్స్ లేని షాపులను గుర్తించుట, భూవన్ సర్వే, మరియు సూచిక బోర్డులు ఏర్పాటు చేయుట, ప్రజలలో అవగాహన కల్పించేందుకు మైక్లో ప్రకటనలు చేయుట, ఇంటింటిక కరపత్రాలు పంపిణీ చేయుట, సాయి ఐశ్వర్య, సత్యనారాయణపురం, నెన్నారెడ్డి ఎనక్లేవ్ కాలనీలలో రోడ్లకిరువైపులా పొదలను శుభ్రం చేయుట, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుద్ధానగర్, మాభవాని కాలనీలలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలందరు భాగస్వాములై "స్వచ్ఛ పీర్జాదిగూడ"కు కలసి రావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి.సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతి కుమార్, కిశోర్ కుమార్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి. బాలమురళికృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి: కిషన్



**తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య:** ఈ నెల జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపల్ కార్మికులకు సమ్మె కరపత్రాలు పంచుతూ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి కి సమ్మె నోటీసు అందజేశారు.

ఈ సందర్భంగా డి. కిషన్ మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 24 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ లేబర్ కోడ్ లు గనుక అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందన్నారు. కార్మికుల సమిష్టి భేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుందని ఉద్యోగ భద్రత ఉపాధి అవకాశాలు కార్మికులు కోల్పోవాల్సి వస్తుందని అంతే కాకుండా కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్‌ల అమలును తక్షణమే రద్దు చేయాలని స్థానిక



సంస్థలకు నిధులు కేటాయించి మున్సిపాలిటీలను బలోపేతం చేయాలన్నారు.మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలన్నారు. మున్సిపల్ శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు, వృత్తి నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా డ్రైవర్లుగా శానిటరీ ఇన్స్పెక్టర్లుగా కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్స్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు ఈ. మహేష్, ఏ. రవి ఎం. సుధాకర్, ఎన్.వెంకటేష్,సిహెచ్. అంజయ్య, జె.సరిత,ఎస్ నరేష్, కె.మంజుల తదితరులు పాల్గొన్నారు

# గంట్లవెల్లి ప్రాథమిక పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం




## బి ఆర్ ఎస్ యువనేత ఆవా జగన్

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 2):** షాద్ నగర్ నియోజకవర్గం లోని ఫరూక్ నగర్ మండలం గంట్లవెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం మాదురాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నేత ఆవా జగన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ బుక్కులు, మరియు పెన్నులు ,పెన్సిల్లు, పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోమధురపూర్ మాజీ సర్పంచ్ రంగయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ పేద విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి సాయం చేయడం ఎంతో అభినందనీయం అని అన్నారు.మరియు ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. పేద విద్యార్థులకు మరియు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పిస్తే వారి యొక్క భవిష్యత్తు మంచిగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంట్లవెల్లి గ్రామ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కే అంజయ్య ,డి రామయ్య, అబ్దుల్ ఫారూఖ్, కర్రోళ్ళ శివకుమార్ , కె వీరేష్ , పాషా పోశయ్య, మిద్దె కృష్ణ, మిద్దె వెంకటేష్, పి శివకుమార్, రంగయ్య గౌడ్, ఆవ జగన్ ,వెంకటయ్య, ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ :** ఇబ్రహీంపట్నం మండలం చింతపల్లి గూడ సమీపంలోని అంతరారిసార్ట్స్ లో రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988-1989 పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ గురువులు బొడ్డు సత్యనారాయణ రెడ్డి, ప్రకాష్, పిటి లూర్దయ్య, అంజిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బొడ్డు సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థినిలు మంచి భవిష్యత్తు లో ఉన్నారు కాబట్టి నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఉపాధ్యాయులైన మమ్ములను పిలిపించి సన్మానించారని ఆనందం వ్యక్తం చేశారు. ఆనాడు మా దగ్గర చదువుకున్న విద్యార్థులు నేడు మీ పిల్లల భవిష్యత్తును మీరు చక్క దిద్దుతున్నారంటే ఆనాడు చదువు ఎంతో ఉపయోగపడినదని ఈరోజు మేము గర్విస్తున్నామని అన్నారు. మీరు మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆభగవంతుడు మీకు మంచి చేయాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. పూర్వ విద్యార్థులు గురువులను శాలువాలతో సత్కరించి, పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో నాటి విద్యార్థులు సత్తిరెడ్డి, కృష్ణా రెడ్డి, రమేష్, సదానందం, విష్ణు చారి, కె నర్సింహ్మా, బాల్ రెడ్డి, మల్లా రెడ్డి, మహిళా స్టూడెంట్, మాధురిక, సౌభాగ్య, అరుణ, అనిత, ఇందిరా, మంగ, రంగరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోను సన్మానించిన వరికుప్పల సుధాకర్



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 02):** నూతనంగా యాచారం ఎంపిడివో కే రాధా రాణి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా.. కాంగ్రెస్ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు వరికుప్పల తిరుమలేష్ మండల పరిషత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకెనతో, శాలువాతో సన్మానించారు. బుధవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాచారం మండలంలోని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి నిరుపేదలకు అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

## ఇబ్రహీంపట్నం విద్యుత్ ఏఈ అఖిలేష్



**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూన్ 2)** నేడు ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుంది. ఇబ్రహీంపట్నం విద్యుత్ ఏఈ అఖిలేష్ తెలిపిన వివరాల ప్రకారం కరెంటు తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు సబ్ స్టేషన్లలో మరమ్మత్తుల కారణంగా 11కెవి శేరిగూడ, అక్టోపుస్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుంది. కావున శేరిగూడ, ఉప్పరిగూడ, వినోభా నగర్, సిద్దార్థ కాలేజ్, గర్ల్స్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ,ఎన్సీజీ, అక్టోపస్ వంటి ప్రదేశాలు కరెంటు నిలిపివెయ్యబడును కావున కమర్షియల్, గృహ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని ఏ ఈ అఖిలేష్ తెలిపారు.

# జోబియల్ హైస్కూల్లో ప్రత్యేక కరాటే శిక్షణ



**యాచారం-నేటి ప్రభాత సూర్య ( జూన్ 2)** యాచారం మండల కేంద్రంలోని జోవియల్ హై స్కూల్ లో ప్రత్యేక కరటే, యోగ బాక్సింగ్,స్పెషల్ నాంచాక్ శిక్షణ తరగతులు పాఠశాల ప్రిన్సిపల్ పల్లె భాను రేఖ కరస్పాండెంట్, పల్లె శ్రీధర్ బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పల్లె భాను రేఖ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని అన్నారు. పాఠశాలలో కరాటే శిక్షణ అనేది విద్యార్థులకు ముఖ్యంగా బాలికలకు ఆత్మరక్షణ కోసం, శారీరక దృఢత్వం కోసం, మానసిక బలాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. బాలికలకుకరాటే శిక్షణ తరగతులు ప్రతిరోజూ గంట పాటు కొనసాగుతున్నాయన్నారు. విద్యార్థులకు షొటో ఖాడో కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్ కుమార్ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

# హాజీపూర్ మండలంలో యాక్సిడెంట్



**మంచిర్యాల జిల్లా నేటి ప్రభాత సూర్య ప్రతినిధి. జులై 2:** హాజీపూర్ మండలం రాపల్లి స్టేజ్ వద్ద బుధవారం యాక్సిడెంట్ జరిగింది. మల్యాల కిరణ్ అనే వ్యక్తి కారును అతివేగంగా నడప డంతో కార్ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వరస దేవాలయాల్లో చోరీ చేసిన ముఠా అరెస్ట్





**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూన్ 2)**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని దేవాలయాల్లో వరస దొంగతనాలు జరిగిన విషయం ప్రజల విదితమే. యాచారం, అబ్దుల్లాపూర్మెట్, ఇబ్రహీం పట్నం, మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవాలయాల్లో చోరీలకు పాల్పడు తున్న ఏపీకి చెందిన శివానంద, షరీఫ్ లనుఅరెస్టు చేశారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు మాట్లాడుతూ ఈ ముఠా దేవాల యాల్లో ఉన్న పంచంలోహ విగ్రహాలు చోరీలు చేస్తున్నారని తెలిపారు. ఉప్పల్‌లో ఒక బైక్‌ను చోరీ చేసి వీరు దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. శివానంద్, షరీఫ్‌మద్యం మత్తులో నేరాలు చేస్తున్నారని తెలిపారు. దేవాలయాలలో చోరీ చేసిన విగ్రహాలు ఉప్పల్ కు చెందిన క్రాంతి కుమార్ అనే వ్యక్తికి అమ్ముతున్నారని, విగ్రహాలను కొనుగోలు చేసిన క్రాంతి కుమార్ ను కూడా అరెస్ట్ చేసినట్లు సుధీర్ బాబు తెలిపారు. ఈ ముఠానగర శివారు ప్రాంతాల్లో ఉన్న దేవాలయలను టార్గెట్ చెస్తున్నారని, సీసీటీవీ కెమెరా లేని దేవాలయాలనే వీరు టార్గెట్ వీరి లక్ష్యం అన్నారు. ప్రతి దేవాలయంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిందితుల వద్ద నుంచి మొత్తం 61 కేజీల 5 లక్షలు సొత్తును స్వాధీనం చేసుకున్నట్టు రాచకొండ కమిషనర్ వెల్లడించారు. ఈ సమావేశంలో మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఇబ్రహీం పట్నం ఏసిపి కె వి రాజు, ఇబ్రహీంపట్నం ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మరియు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# క్షయ నివారణకు ముందస్తు నిర్ధారణే మూలం



**మందమర్రి. నేటి ప్రభాత సూర్య ప్రతినిధి జులై 2:**

క్షయ వ్యాధి నివారణకు ముందస్తు నిర్ధారణ ఎంతో కీలకమని మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. రాపాక రమేశ్ అన్నారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. రెండు వారాలకుపైగా దగ్గుతో బాధపడుతున్నవారు తప్పక క్షయ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ నిర్ధారణ అయినవారికి ప్రభుత్వం ఉచితంగా మందులు, చికిత్సను అందించడమే కాకుండా, నెలకు రూ.1000 చొప్పున పోషణ భత్యం కూడా కల్పిస్తోందని ఆయన వివరించారు.

# ప్రతి కార్మికుడి ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటా

## పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల. నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి జూలై 2:**

పెద్దపల్లి లోకసభ సభ్యులు గడ్డం వంశీకృష్ణ సెంటినరీ కాలనీ ఎల్పీ మైన్‌లో నిర్వహించబడిన పన్నూరు పోచమ్మ బోనాల ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఎంపీ అమ్మవారికి మొక్కులు చెల్లిస్తూ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. భక్తులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్న ఎంపీ , బోనాల ఉత్సవాలు తెలుగు సంస్కృతి వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ,బోనాల వంటి ప్రాదేశిక పండుగలు ప్రజల ఐక్యతకు, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతిరూపం. మైన్‌లలో కార్మికుల భద్రత మాకు అత్యంత ప్రాముఖ్యం. ప్రమాదాలు జరగకుండా, ప్రతి కార్మికుడి ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పూరి జగన్నాథ రథయాత్ర

- జనసంద్రమైన చింతపల్లి పురవీధులు
- రథయాత్రను ప్రారంభించిన ఇస్కాన్ దేవాలయం చైర్మన్ ప్రతాప్ గురూజీ







**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (జూన్ 2)**

చింతపల్లి మండల కేంద్రంలో మొట్టమొదటిసారిగా జరుగు తున్న పూరీ జగన్నాథుడి రథయాత్రను చూసేందుకు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చారు. జగన్నాథ రథయాత్రను ప్రారంభించేందుకు ఇస్కాన్ దేవాలయం చైర్మన్ ప్రతాప్ గురూజీ, కృష్ణదాస్ విచ్చేశారు. సాయి సన్నిధి చైర్మన్ మంచి కంటి ధనుంజయ, శ్రీ రాజరాజే శ్వర దేవాలయం చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య, చింతపల్లి జగ న్నాథ రథయాత్ర కమిటీ సభ్యులు తదితరుల సమక్షంలో ఇస్కాన్ దేవాలయం చైర్మన్ ప్రతాప్ గురుజి ప్రత్యేక పూజలు అనంతరం రథం యొక్క తాడు లాగి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ గురూజీ మాట్లాడుతూ సాధారణంగా హిందూ ఆల యాల్లో ఉత్సవ మూర్తులను ఊరేగిస్తారు కానీ దీనికి భిన్నంగా ఊరిలో మూలవిరాట్టును గర్భ గుడి నుండి తీసుకొస్తారని, ప్రతి ఏటా కొత్త రథాలను తయారు చేయిస్తారని రాజ వంశీకులు బంగారు చీపురుతో ఊడ్చి రథయాత్రను ప్రారంభిస్తారని అన్నారు. లక్షలాదిమంది రథాన్ని జాకెట్ ముక్క ఇస్తాడు లాగుతారన్నారు. జగన్నాథుడు, బలబద్రుడు తమ సోదరి సుభద్రాదేవి తో కలిసి పెంచిన తల్లి గుండిచా ఆల యానికి ఊరేగింపుగా చేరు కుంటారని అన్నారు. అక్కడ వారం రోజులపాటు విశ్రాంతి తీసు కుంటారని తెలిపారు. ఆ తర్వాత తిరిగి ఆలయానికి వస్తారు. ఒక రోజు యాత్ర తర్వాత మూడు మూర్తులు ఏడు రోజులపాటు గుండిచా ఆలయంలో విడిది చేస్తారని, 9వ రోజున తిరిగి ప్రధాన ఆలయానికి వస్తారని పూరి జగన్నాథ స్థల పురాణం ఆ యన తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలో పూరి జగన్నాథ రథయాత్ర ఉత్సవం నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జగన్నాథుడు, ఆయన సోద రుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి కొలువై ఉన్న విగ్రహాలతో చింతపల్లి శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వర దేవాలయం నుంచి రథంలో రెండు కిలోమీటర్ల మేర సాయి సన్నిధి గోశాల వరకు మహిళలు కోలాటాలతో, చిన్నారులు గోపికలు కృష్ణుడు వేషధారణలో అలరించారు. రకరకాల భక్తి గీతాలతో నృత్యాలు చేస్తూ, యువకులు డప్పు చప్పుళ్లతో, పుర ప్రముఖులు మధ్యల తాళాలతో శ్రీకృష్ణుడి భక్తి గీతాలతో భజన చేస్తూ, ఎల్ఈడి లైట్ల వెలుగులలో, డిజె సౌండ్ సిస్టంతో సాయంత్రం సమయంలో ఊరేగింపుగా వెళ్లారు. రథాన్ని లాగేందుకు వందల మంది పోటీపడ్డారు. రథం లాగడంతో పాపాలు తొలగి జగన్నాథుడి ఆశీ స్సులు లభిస్తాయని భక్తుల విశ్వాసం. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసి పోయింది. 'జై జగన్నాథ్'.. 'హరిబోల్'.. నినా దాలతో చింతపల్లి నగర వీధులన్నీ మారు మోగాయి. వివిధ గ్రా మాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ వేడుక కోసం చిం తపల్లి పూరి జగన్నాథ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలవకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు. సాయి సన్నిధి గోశాల వరకు చేరుకున్న అనంతరం రథయాత్ర ముగిసింది ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇస్కాన్ టెంపుల్ భక్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, చెనమోని రాములు, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కనకదుర్గ మాత దేవాలయ చైర్మన్ కొక్కొండ నారాయణ, విగ్రహాల మన్మథ చారి, బొలసాని సత్యనారాయణ, జల్ద రఘు, నాళ్ళ శివకుమార్, ఉప్పల యాదయ్య, శివర్ల రమేష్, బొడ్డు మహేష్, సముద్రాల నగేష్ ఆంజనేయులు, కుకుడపు సదానందం, పసునూరు వెంకటేష్, వెన్నం శేఖర్, కుంభం పుల్లారెడ్డి, తేరటిపల్లి రాములు, దాచేపల్లి మధు, డాక్టర్ మోహన్ రెడ్డి, పూరే మల్లయ్య తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువతా మేలుకో .. మత్తుకు దూరంగా ఉందాం భవిష్యత్తును కాపాడుకుందాం

## ఏ.హెచ్.టి.యు ఇన్స్పెక్టర్ జి.ఈదురుబాషా



**ప్రొద్దుటూరు నేటి ప్రభాత సూర్య జులై 2:**

నేటి సమాజంలో యువత, విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకుందామని యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏ.హెచ్.టి.యు) ఇన్స్పెక్టర్ జి.ఈదురుబాషా పిలుపు నిచ్చారు. జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని అమృతానగర్ లో పోలీసు కళాజాగృతి బృందం ఇన్‌ఛార్జ్ జి.నరసరామ్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో ఓ యువతా మేలుకో నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఈదురుబాషా మాట్లాడుతూ సమాజంలో మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం తెలియజేయాలన్నారు. నేటి యువత విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, యువతా మేలుకో మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు, మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేశారు. మత్తు పదార్థాల వల్ల ప్రజలకు వచ్చే అనర్థాలు, సమాజంలోని రుగ్మతలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ – 112, రహదారి భద్రత, సోషల్ మీడియా %డ% సైబర్ నేరాల పోట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎ.హెచ్.టి.యు సి.ఐ ఈదురు బాషా తెలియజేశారు. కళాజాగృతి బృందం ప్రదర్శన ప్రజలను విశేషంగా అలరించింది. కార్యక్రమంలో ప్రొద్దుటూరు రూరల్ ఎస్.ఐలు అరుణ్ రెడ్డి, రాజు, కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ,అభివృద్ధి ఫలాలు



## ఏడాది కాలంలో రోడ్ల నిర్మాణానికి 75 కోట్లు అందించాం

## ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా

**మదనపల్లి నేటి ప్రభాత సూర్య జూలై 2 :**

మదనపల్లి పట్టణం రెండవ వార్డు నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మదనపల్లి శాసనసభ్యులు యం.షాజహాన్ బాషా మరియు మదనపల్లి నియోజకవర్గ పరిశీలకుల గాజుల శివరామ్ ప్రతాప్ తదితరులతో కలసి బుధవారం సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వార్డులో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అందించిన సంక్షేమ పథకాల గురించి,కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే ఇంకా స్థానిక ప్రజలు ఏదైనా సమస్యలు ఎదుర్కొంటున్న వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే తక్షణమే ఆయా సమస్యలపై స్పందించి అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా వార్డులో రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు, మురికి నీటి కాలువలు మంజూరు చేయాలని సంబధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఒక ఇంట్లో తల్లికి వందనం ఇద్దరి పిల్లలకు అందడం, అదే ఇంట్లో 60 సంవత్సరాల వృద్ధురాలికి 4వేల రూపాయలు వృద్ధాప్య పెన్షన్ రావడం,సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం అ కుటుంబానికి ప్రయోజనం చేకూరిన విషయాన్ని వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకొని లబ్ధిపొందిన ఆనందంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రాష్ట్రంలో ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు ప్రజల ముంగిటికే పాలకులు, నాయకులు, అధికారులు వెళ్లడం జరుగుతోందని చెప్పారు. బికే పల్లి నుండి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మెదలు పెట్టామన్నారు. తూర్పు స్థాయిలో కూటమి ప్రభుత్వం ప్రజలతో మమేకమై ముందుకు సాగుతొందన్నారు. ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం దత్తత తీసుకొని వారికి అన్నివిధాలుగా ఆదుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. పిల్లల నుండి వృద్ధుల వరకు అందరికి లబ్ధి కల్గించడంతోపాటు అన్నా క్యాంటిన్ ద్వారా ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్న చరిత్ర కూటమి ప్రభుత్వానిదేనన్నారు. వాట్సాప్ ద్వారానే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని,మరో వైపు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పనులు పూర్తి అవుతున్నాయని,రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం మొదలైందని సిఎంఆర్ఎఫ్ చెక్కులు ప్రతివారం లబ్ధిదారులు ఇంటికి వెళ్ళి పంపిణి చేస్తున్నాని వివరించారు. ఆగష్టు నుండి పూర్తి స్థాయిలో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం అమల్లోకి వస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నప్పటికీ ప్రతినెల ఉద్యోగులకు జీతాలు సక్రమంగా చెల్లిస్తూ, ఒకటవ తారీఖునే పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని కితాబునిచ్చారు. మొదటి ఏడాదిలోనే మదనపల్లికి 75 కోట్లు రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యర్రబల్లి వెంకట రమణా రెడ్డి, బొమ్మిశెట్టి పురుషోత్తం,డాన్స్ రెడ్డెప్ప,రాగినేని రఘుపతి నాయుడు,మల్లికార్జున నాయుడు,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,బెస్త రమణ,నీలకంఠ,జివి నాయుడు,జయరాం యాదవ్,ధాత్రి ఫౌండేషన్ డాక్టర్ స్వాతి,నవీన్ చౌదరితోపాటు పెద్దఎత్తున తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం జాగ్రత్త వార్తకు స్పందన





పొంచి ఉన్న ప్రమాదం ప్రజల జాగ్రత్త విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

ఇబ్రహీంపట్నం, ... ప్రభాత సూర్య ... 1: ఇబ్రహీంపట్నం మండ... పోల్కంపల్లి గ్రామం... ఆంజనేయ స్వా... దేవాలయం వద్ద క... లేని ట్రాన్స్‌ఫార్మర్ చు... చెట్లు పెరిగి ప్రమా... పొంచి ఉంది. ప్రధ... రహదారి కావ... జనసంచారం ఎక్కువ... ఉంటుంది. విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసారు కానీ చుట్టూ కంచె వేయ... మరిచారు. ప్రధాన రోడ్డు పక్కన, దేవాలయం ఉండడంతో నిత్యం దైవదర్శనానికి పదుల సంఖ్యలో భక్తు... వస్తుంటారు. దీనిపై సంబంధిత విద్యుత్ అధికారులు తక్షణం స్పందించి ఎలాంటి ప్రమాదా... చోటుచేసుకోక ముందే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చెట్లను తొలగించి కంచెను ఏర్పాటు చేయాలని స్థానికు... కోరుతున్నారు.

ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కంచలేని ట్రాన్స్ఫార్మర్ చుట్టూ చెట్లు కొమ్ముకుని ప్రమాదం పొంచి ఉందని నేటి ప్రభాత సూర్య దినపత్రికలో ప్రచురించగా అప్రమత్తమైన విద్యుత్ అధికారులు వెంటనే బుధవారం ఉదయం చెట్లు కొట్టించి చెత్తని తొలగించి ప్రమాదాన్ని నివారించారు. నేటి ప్రభాత సూర్య వార్త కథనానికి స్పందన వచ్చినందుకు గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

**ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూన్ 2)**

# సంక్షేమ పథకాల అమలులో చంద్రబాబు భేష్



**కడప నేటి ప్రభాత సూర్య జూలై 2:**

కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా కడప నగరంలోని 10వ డివిజన్ ఎన్జీవో కాలనీ ఉరిమి సావిత్రమ్మ హాస్పిటల్ ప్రాంతంలో కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తైన సందర్భంగా ఎడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, రాబోయే రోజుల్లో చేయబోయే అభివృద్ధి లక్ష్యాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను నేరుగా విని పరిష్కారానికి కృషి చేస్తూనే, ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్న అవగాహన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనుభవ వైద్యుల సంఘ సమాఖ్య అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్కు ఘన సన్మానం



**మందమర్రి:నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి జులై 2:**

అనుభవ వైద్యుల సంఘ సమాఖ్య అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్కుబుధవారం రోజున ఘన సన్మానం జరిగింది. మండల కేంద్రంలోని ఆర్ఎంపి వైద్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ, "ఆర్ఎంపి, పీఎంపి వైద్యుల సమస్యల పరిష్కారానికి నేను అంగీకారంగా ముందుంటాను. ఏదైనా సమస్య ఎదురైనా నేను ముందుండి చూసుకుంటాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాధా శంకరయ్య, రంగు రవీందర్, కొంతమంది సీనియర్ వైద్యులు, మండల అధ్యక్షుడు కట్ట శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్, కార్యదర్శి పోశం, సీనియర్ వైద్యులు జనార్ధన్, మల్లేష్, లింగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమలరెడ్డి, జెర్రిగల రవి, నారా వెంకటేష్ తదితర వైద్య మిత్రులు పాల్గొన్నారు.

# బీసీల పట్ల నిర్లక్ష్య ధోరణి వహిస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం



**వేంపల్లె నేటి ప్రభాత సూర్య జూలై 2 :**
బీసీల పట్ల టీడీపీ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వహిస్తోందని కాం గ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో బీసీలకు 50 సంవత్సరాలకే పించన్ ఇస్తామని చెప్పి బీసీలను నమ్మించిందన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా బీసీలకు ఇచ్చిన పింఛన్ హామీని నెరవేర్చడంలో టిడిపి కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. 50 సంవత్సరాలు వయసు ఉన్న బీసీలు పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. టిడిపి ప్రభుత్వం సూపర్ 6 హామీలు కూడా పూర్తిగా అమలు చేయడంలో విఫలమయిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు బీసీ ల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇచ్చిన హామీ మేరకు 50 సంవత్సరాలు నిండిన బీసీలకు పింఛన్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతగుంట చిన్న దస్తగిరి , చెల్లుబోయిన ఆంజనేయులు , అంగడి నారాయణ , దుద్దేల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నిలకడగా ఎమ్మెల్యే ఆరోగ్యం

**ప్రొద్దుటూరు నేటి ప్రభాత సూర్య జూలై 2 :**



ప్రొద్దుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు వరదరాజులురెడ్డి ఆరోగ్యం నిలకడగానే ఉందని ఆయన కుమారుడు ఎన్ కొండారెడ్డి తెలిపారు. తన తండ్రికి హార్ట్ లో స్టంట్ వేయడానికి కష్టమైన ప్రదేశంలో బ్లాక్స్ ఉన్న కారణంగా బుధవారం ఓపెన్ హార్ట్ సర్జరీ చేసి బైపాస్ చేశారని తెలిపారు. సర్జరీ చక్కగా జరిగిందని, అయితే ఆయన్ను చూడటానికి కనీసం ఒక పది రోజులు ఎవ్వరూ రావద్దని విజ్ఞప్తి చేశారు. వారి పట్ల ఉన్న అవ్యాజ్యమైన ప్రేమ, అభిమానం నేను అర్థం చేసుకోగలను. కానీ, జనంతో వెంటనే కలవటం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉందని రద్దీ వల్ల ఆసుపత్రిలో కూడా అసౌకర్యం కలుగుతుందని, అంతే గాక ఆయన త్వరగా కోలుకోవాలంటే విశ్రాంతి కూడా అవసరం కనక ఆయన వయస్సు, ఆరోగ్య రీత్యా చాలా అవసరం కాబట్టి దయచేసి, నా విజ్ఞప్తిని మన్నించి ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థించాలని కోరారు. కొన్ని రోజులు వారి దగ్గరికి ఎవ్వరూ రాకుండా విశ్రాంతి కల్పిద్దామని విజ్ఞప్తి చేశారు. ప్రతి రోజు నేను ఆయన ఆరోగ్య పరిస్థితిని ఇదేవిధంగా తెలియజేస్తానని ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రజలు అందరి ప్రేమాభిమానాల ఆశీస్సులతో, అతి త్వరలో వారు మన మధ్యకు రాగలరని తెలిపారు.

# బెదిరింపులతో పోరాటాలను ఆపలేరు



**మదనపల్లి నేటి ప్రభాత సూర్య జూలై 2:**
బెదిరింపులతో ప్రజా ఉద్యమాలను అనచలేరని మున్సిపల్ అధికారులు గ్రహించాలని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మదనపల్లి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు గత ముప్పై రోజులుగా ఆందోళనకు సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద సంగీభావం తెలిపిన శ్రీనివాసులు మాట్లాడుతూ ముప్పై రోజులుగా కార్మికులు సమ్మె చేస్తా ఉంటే వారి సమస్యలు చర్చించి ఉమ్మడి అవగాహనకు వచ్చి సమ్మె పరిష్కరించాల్సిన అధికారులు పాలకవర్గం అధికార పార్టీ నేతలు ఆ పని చేయకుండా బెదిరింపు ద్వారంలతో సమ్మె విరమిం చేసే కుటిల ప్రయత్నం చేయడం దుర్మార్గం అని అన్నారు 1000 రూపాయలు ఇచ్చి ఇతర కార్మికులని రోజువారీ పని కోసం కుదుర్చుకోవాలని ప్రయత్నాల కంటే ఇంజనీరింగ్ కార్మికులకు రోజుకు 800 చెల్లించిన సరిపోతుందని అంతకంటే ఎక్కువ కోరడం లేదని అన్నారు. కేవలం పోరాటం చేస్తున్న కార్మికుల పట్ల కక్ష సాధింపు దూరంలో భాగమే ఈ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు చిత్తశుద్ధి కార్మికులు కోరుతున్న న్యాయమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జీవో నెంబర్ 36 మేరకు వేతనాలు అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు కూడా కావడం లేదని తెలిపారు. ఆర్థిక శాఖ లో పెండింగ్ వున్నా జివోలను విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని చెప్పారు. కొత్తగా తీసుకున్న కార్మికులను అవుట్ సోర్సింగ్ లోకి తీసుకోవాలని, ఆప్కాస్ కార్మికులకు మినిమం టైం స్కేల్ అమలు చెయాలని పేర్కొన్నారు. వయో పరిమితి 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 75000/- , ఎక్స్ గ్రేషియో రూ. 7 లక్షలు, దహన సంస్కారాలకురూ. 20000/ అడుగుతున్నా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతుగా ప్రజలను కూడగట్టి ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు నారాయణ మాట్లాడుతూ ఆప్కాస్ రద్దు చేస్తే ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం, గ్రాట్యుటీ అమలు చేయాలని, చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలని, కిట్లు , భద్రతా సౌకర్యాలు సకాలంలో అందించాలి అని కోరుతున్న కార్మికుల సమస్యలు న్యాయ సమ్మతమైనవని పాలకవర్గం స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు రామకృష్ణ, రాజన్న, శ్రీరాములు, కృష్ణప్ప, శంకర్మ, తులసమ్మ, ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు



**ప్రొద్దుటూరు నేటి ప్రభాత సూర్య జూలై 2:**
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుపరిపాలన లో తొలి అడుగు పడిందని తెలుగు దేశం పార్టీ నాయకులు నంద్యాల రాఘవ రెడ్డి, ఇవి సుధాకర్ రెడ్డి, యనమల రామసుబ్బారెడ్డి లు తెలిపారు. బుధవారం ఉదయం ప్రొద్దుటూరు పట్టణం ఒకటవ వార్డు లో జరిగిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా వారు వార్డులో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పనితీరుని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వ హయాంలో విధ్వంసకర పాలన జరిగిందన్నారు. రాష్ట్రం అన్ని విధాలా నిర్వీర్యం అయిందన్నారు. ప్రజలు వైసిపి పాలనను విస్మరించి 164 సీట్లతో కూటమి కి పట్టం కట్టారన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం అన్ని పథకాలు అందిస్తున్నామని చెప్పారు. ప్రజలు కూడా సంక్షేమ పథకాలు సక్రమంగా అందడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్ వంటి పథకాలతో చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యనమల సుబ్బిరెడ్డి, పొడావుల వెంకట రమణ, నూర్జహాన్, బేపారి జాకీర్, వద్ది బాలుడు, బద్వేలు శ్రీనివాసరెడ్డి, జబీవుల్ల, బచ్చల ప్రతాప్, మాడెం సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# మహిళపై అత్యాచారం



**ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన దువ్వూరు పోలీసులు**

**నిందితుల్లో ఒకరు మైనర్**

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**దువ్వూరు నేటి ప్రభాత సూర్య జూలై 2 :**
దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన పెళ్లి కానీ మహిళను ( వయస్సు 22 సంవత్సరాలు) మాయమాటలతో అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఖాజీపేట సీఐ మోహన్ దువ్వూరు ఎస్సై వినోద్ కుమార్‌లు బుధవారం దువ్వూరు పోలీస్ స్టేషన్లో నిందితులను మీడియా ముందు హాజరు పరిచారు. వారు తెలిపిన వివరాల మేరకు 8 నెలల కిందట నిందితులలో ఒకరైన మైనర్ ఆమెను మాయమాటలతో నమ్మించి బలవంతంగా ఆమె పై అత్యాచారం చేశాడు. ఆమె న్యూడ్ ఫోటోలను వీడియోలను మైనార్ నిందితుడు అతని మొబైల్లో పెట్టుకొని, ఆమెను బ్లాక్ మెయిల్ చేసి ఇంకోసారి అత్యాచారం చేశాడని తెలిపారు. మహిళ ఫోటోలను వీడియోలను నిందితుడు అతని స్నేహితుడైన ఈ కేసులో మరొక ముద్దాయి అయినటువంటి ఎర్రగుంట్ల కార్తీక్ రెడ్డి (వయస్సు 22 ) అను అతనికి రెండు నెలల కిందట వాట్స్ అప్ ద్వారా మహిళ ఫోటోలో వీడియోలను అతనికి పంపించాడని, కార్తీక్ రెడ్డి ఆ ఫోటోలను వీడియోలను అడ్డం పెట్టుకొని ఆ మహిళను బ్లాక్ మెయిల్ చేసి అత్యాచారం చేశాడు.
బాధిత మహిళ తల్లిదండ్రులు ఏమంటారో అని భయపడి కుటుంబ పరువు పోతుందనినిందితుల నుండి ఒత్తిడి బ్లాక్ మెయిల్ కు భయపడి ఇన్నాళ్లు ఆ మహిళ ఎవరికీ చెప్పలేదని, చివరకు కుటుంబ సభ్యులకు తెలియపరచగా దువ్వూరు పోలీసులకు జూన్ నెల 28వ తేదీన మహిళ కుటుంబ సభ్యులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖాజీపేట సీఐ మోహన్ , దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్ మీడియాకు తెలియజేశారు.

# గురుకులం విద్యార్థులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్..**

**బ్రహ్మంగారిమఠం నేటి ప్రభాత సూర్య జూలై 2 :**
గురుకులంలో చదువుతున్నటువంటి విద్యార్థులు మీకు ఇచ్చిన ఈ సదుపాయాన్ని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు.మండల పరిధిలోని తోట్లపల్లి గ్రామ సమీపంలో నూతనంగా 25 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను బుధవారం స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య ఎక్కడైతే ఉంటే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి,వారి బాధ్యతలను వారు నిర్వర్తిస్తే అది దేశానికే కాకుండా సమాజానికి మేలు చేసిన వారవుతారన్నారు. అలాగే వారి కుటుంబాలు కూడా అభివృద్ధి పథంలో పయనిస్తాయని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఇన్ని అంగులతో తీర్చిదిద్దిన ఈ గురుకుల పాఠశాల యందున్న విద్యార్థులు 2025-2026 సంవత్సరానికి మండలంలో ఫస్ట్,అలాగే 2026-27 ఏడాదికి జిల్లాలో ఫస్ట్, మళ్లీ ఏడాది రాష్ట్రంలోనే ఈ గురుకుల పాఠశాల నుంచి విద్యార్థులు ఫస్ట్ రావాలని ఆయన కోరారు. దీనికి పూర్తి బాధ్యత ఇక్కడ ప్రిన్సిపాల్, ఇక్కడి ఉపాధ్యాయులే అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఆనాడు1984లో ఎన్టీ రామారావు ఈ గురుకుల పాఠశాలను బి.మఠానికి మంజూరు చేయడం ఎంతో ఆనందించ దగ్గర విషయం అన్నారు.ప్రస్తుత గురుకుల పాఠశాల రావడానికి తాను ఎంతో కష్టపడ్డానన్నారు. ఈ గురుకుల పాఠశాల మొదట వేరే జిల్లాకు మంజూరు అయిందని, అయితే దానిని నేను గట్టిగా పట్టుకొని మన బ్రహ్మంగారిమఠం వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ ఇలాంటి గురుకుల పాఠశాల నిర్మిస్తే ఇక్కడ వెనుకబడిన తరగతి విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని సీఎం చంద్రబాబు నాయుడుకు గట్టిగా చెప్పి,మన కడప జిల్లాలోని వెనుకబడిన ప్రాంతమైన బ్రహ్మం గారిమఠానికి తెప్పించానని ఆయన తెలియజేశారు.అనంతరం వైకాపా ప్రభుత్వం వచ్చిందని, ఈ పాఠశాల నిర్మాణాలు 2022 నాటికి పూర్తయిందని, కానీ 2025 నాటికి కూడా ఈ పాఠశాలను ఆచరణలోకి తేలేదన్నారు.మళ్లీ మన ప్రభుత్వం రావడంతో 25 కోట్లు ఖర్చు చేసి నిర్మించిన పాఠశాల నిరుపయోగంగా ఉండటంతో బాధ కలిగిందని, వెం టనే కలెక్టర్‌ను కలిసి ఇక్కడికి రప్పించి ఇక్కడి పరిస్థితులను ఆయన చూసే విధంగా ప్రయత్నించానన్నారు. దీంతో కలెక్టర్ వెంటనే స్పందించి ఇక్కడికి వచ్చి పరిశీలించి, చేయవలసిన పనులను ముమ్మరంగా చేసే విధంగా ఆదేశాలు ఇవ్వడంతో ఈనాడు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ గురుకులం చూస్తుంటే ఏ ప్రైవేట్ పాఠశాలలు కూడా దీని ముందు దిగదుడుపే అన్నారు.ఇక్కడి వాతావరణం, ఈ ప్రాంతం చూస్తుంటే ఎంతో ఆహ్లాదకరంగా ఉందని విద్యార్థులు వారి విలువైన కాలాన్ని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్సీ,డి.ఎల్ డి.ఓ.వెంకటశేషయ్య, డి.సి.ఓ ఉదయ్ శ్రీ, బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్, గురుకులం ప్రిన్సిపాల్ ఉమామహేష్, బి.మఠం తాసిల్దార్ రాజనర్సింహ, ఎండిఓ వీరకిషోర్, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్, మండల నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి, ఎస్ ఆర్ శ్రీనివాసులు రెడ్డి, తోట్లపల్లి ఈశ్వర్ రెడ్డి, రేకలకుంట శివయ్యయాదవ్, పూజ శివయ్యయాదవ్, ఆవుల దస్తగిరి, మలినేని రామయ్య, తోట్లపల్లి సర్పంచ్ లక్ష్మీదేవి,తదితర నాయకులు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీర్ల పండుగ ఉత్సవానికి రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆహ్వానం



**రాయచోటి నేటి ప్రభాత సూర్య జూలై 2:**
మొహరం మహోత్సవం సందర్భంగా జరుగనున్న శ్రీ శ్రీ శ్రీ హాజరత్ గంధపు పీరు వారి పీర్ల పండుగ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని నిర్వాహకులు ఆహ్వానించారు.జూలై 5న రాత్రి 10 గంటలకు గంధపు బాందీ ఊరేగింపు చిన్నమండెంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను సమీక్షించిన నిర్వాహకులు, మంత్రి కి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ పండగ మహోత్సవ సందర్భంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని శాండెల్ సాహెబ్ మాఖన్ కమిటీ వారికి మంత్రి సూచించారు.

# స్ఫూర్తి ప్రదాత పట్టాభిరామ్



**ప్రొద్దుటూరు నేటి ప్రభాత సూర్య జూలై 2:**
ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఇంద్రజాలకుడు, రచయిత బహుముఖ ప్రజ్ఞశాలి డాక్టర్ బీవీ. పట్టాభిరామ్ ఎందరి కో స్ఫూర్తి ప్రదాత అని కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పట్టాభిరామ్ ఎన్నో ప్రదర్శన ద్వారా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసానికి పాటుపడాలని అనేక పుస్తకాలు రచించి విద్యార్థుల మన వికాసానికి తోడ్పడ్డారని, కష్టపడి కాదు ఇష్టపడి చదవడం అలవర్చుకోవాలని విద్యార్థులకు బోధించాలని అన్నారు . తన మ్యాజిక్ ద్వారా మూఢనమ్మకాలు నిర్మించడానికి తోడ్పడ్డారు. మానసిక కౌన్సిలింగ్ ద్వారా ఎందరో జీవితాలలో వెలుగు నింపాడు. ఆయన తన పుస్తకం" జాగ్రత్తండోయ్ జాగ్రత్త " పుస్తకానికి ముందుమాట రాశారని గుర్తు చేసుకున్నారు. ఆయన మృతికి శ్రద్ధాంజలి ఘటించారు.

# వర్షం దెబ్బతో మునిగిన షాపులు

**- రోడ్డు నిర్మాణం ఎత్తు లేయడంతో షాపులోకి నీళ్లు**



**పోరుమామిళ్ల నేటి ప్రభాత సూర్య జూలై 2:**
పోరుమామిళ్ల పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందువలన గాంధీ బొమ్మ సర్కిల్లోని,మాయాబజార్ వ్యాపారస్తులు దాదాపుపది అంగళ్ల లోకి వర్షపు నీరు చేరిమునిగిపోవ డంతో వ్యాపారులు ఆందోళన కు గురవుతున్నారు. లబోదిబోమంటున్న వ్యాపారస్తులు గోడు వెళ్లబోసుకుంటున్నారు. పోరుమామిళ్ల పట్టణంలో సిమెంటు రోడ్డు నిర్మాణంలో ఉండగా రోడ్డు ఎత్తులేపడం తోపాటు డ్రైనేజీ కాలువలు కూడా పూడ్చివేయటం తో చిన్నపాటి వర్షం ఇలా పడితే అంగళ్లలోనికి నీళ్లు మోకాటి లోతు లోకి వచ్చి చేరి ఉన్న వస్తువులు, సరుకులు,పూర్తిగా తడిచి ఎందుకు పనికిరాకుండా పోయాయి.వర్షపు నీరు చేరడంతో ఒక్కొక్క వ్యాపారస్తునికి లక్ష రూపాయల దాకా నష్టం వాటిల్లిందని వాపోతున్నారు. అంగళ్ల లోని వస్తువులు నీరు చేరడంతో పూర్తిగా తడిచిపోయాయి. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతోనే సమస్య తలెత్తినది. ఏమి చేయాలో తెలియక అయోమయంలో బాధపడుతున్న వ్యాపారస్తులు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# పంట సాగు చేసే రైతులు విత్తన శుద్ధి తప్పనిసరి: ఏడిఏ



**ముద్దనూరు నేటి ప్రభాత సూర్య జూలై 2:**
పంట సాగు చేస్తే ప్రతి రైతు తప్పకుండా సాగు చేసే ముందు విత్తన శుద్ధి అనంతరం విత్తనాలు నాటుకోవాలని మండల అదరపు వ్యవసాయ సంచాలకులు వెంకట సుబ్బయ్య అన్నారు. బుధవారం మండలంలోని బొందల కుంట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి ఒక్కరూ దృష్టి సారించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అనుసరిస్తున్న పద్ధతులతో వ్యవసాయం చేపట్టాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనజీవామృతం తయారీ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది నూజహత్, ముని భూపాలుడు,శ్రీదేవి,శైలజ, రమణయ్య,జమున, పుష్పావతి,గ్రామరైతులు పాల్గొన్నారు.